A1 TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 91 శనివారం అక్టోబర్ 07 - 2023 పేజీలు 4. వేల :4 /

## వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును జైల్లో పెట్టారు.- నారా లోకేష్

ఆంధ్ర ప్రగతి రాజమండ్రి అక్టోబర్ 06: శుక్రవారం నారా లోకేష్ తల్లి భువనేశ్వరి సతీమణి బ్రాహ్మణితో రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబుతో మూలాకత్ అయిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వం చేస్తున్న తప్పులను బయటపెట్టి, ప్రజల తరఫున పోరాడుతున్నందుకే నా తండ్రి చంద్రబాబుపై దొంగ కేసులు పెట్టి వ్యవస్థలను మేనేజ్ చేసి 28 రోజులుగా చంద్రబాబును జ్యుడీషియల్ రిమాండ్ లో ఉంచారని ఆరోపించారు. పోలవరం నిర్మాణం, యువత ఉద్యోగాల కోసం పరిశ్రమలు, ఏపీ జలాల కోసం జగన్ ను నిలదీసినందుకు, ఇసుక, మద్యం దందా గురించి ప్రశ్నించినందుకే లేని ఆరోపణలతో తప్పుడు కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ కేసులో ఈ ప్రభుత్వం మొదట రూ.3 వేల కోట్ల అవినీతి జరిగిందని అన్నారు. తర్వాత రూ.371 కోట్లు, ఇప్పుడు రూ.27 కోట్లు అంటున్నారు. మరో వారం పోతే ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని తేలిపోతుందన్నారు. అవినీతి చేయాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు. “1992 నుండి 2013 వరకు భువనేశ్వరి, 2013 నుండి బ్రాహ్మణి హెరిటేజ్ బాధ్యతలు చూస్తున్నారు...మేము సంపాదించుకున్న దాంతోనే పార్టీని నడుపుతూ రాజకీయం చేస్తున్నాం. మా తల్లి మాజీ సీఎం ఎన్టీఆర్ కూతురు..మాజీ సీఎం చంద్రబాబు నాయుడు భార్య. అయినా ఏనాడూ బయటకు రాలేదు. కానీ మా కుటుంబాన్ని ఈ సైకో జగన్ రోడ్డుపైకి తెచ్చారు. ఎన్ని ఇబ్బందులు సృష్టించినా నమ్ముకున్న సిద్ధాంతం కోసం పని చేస్తాం. ప్రజల తరపున పోరాడుతున్నందుకే చంద్రబాబుపై కక్షపూరితంగా కేసులు బనాయించారు. 14 ఏళ్లు సీఎంగా, 14 ఏళ్లకుపైగా ప్రతిపక్ష నేతగా నిరంతరం ప్రజలకు సేవ చేసిన వ్యక్తి చంద్రబాబు. హైదరాబాద్ లోని సైబరాబాద్ కు పునాది వేశారు. పోలవరంలో 72 శాతం పూర్తవ్వడానికి చంద్రబాబే కారణం. ఏపీలో లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించారు.



అలాంటి వ్యక్తిపై వ్యవస్థలను మేనేజ్ చేసి 28 రోజులుగా జ్యుడిషియల్ రిమాండ్ లో ఉంచడం దారుణం. న్యాయం అందడం ఆలస్యం కావొచ్చుకానీ... అంతిమంగా న్యాయమే గెలుస్తుంది. న్యాయం మా వైపే ఉంది” అని లోకేశ్ స్పష్టం చేశారు. మిగతాది 2లో...

## తెలుగు దేశం

## నేడు కాంతితో క్రాంతి కార్యక్రమానికి టిడిపి పిలుపు.

ఆంధ్ర ప్రగతి రాజమండ్రి అక్టోబర్ 06: స్కిల్ డెవలప్మెంట్ కేసులో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జిల్లా రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేసినప్పటి నుంచి టిడిపి అనేక పోరాటాలకు పిలుపునిస్తోంది. బాబుతో నేను పేరుతో తెలుగు రాష్ట్రలతోపాటు యావత్ ప్రపంచ వ్యాప్తంగా కూడా టీడీపీ అభిమానులు నిరసనలకు దిగారు. మరోవు మోత మోగిద్దాం అనే వినూత్న కార్యక్రమాన్ని సైతం టీడీపీ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి టీడీపీ శ్రేణుల నుంచి అనూహ్య స్పందన లభించింది. అనంతరం అక్టోబర్ 2న చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ సత్యమేవ జయతే దీక్షలు చేపట్టింది. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఈ దీక్షలో టీడీపీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరి, రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఢిల్లీలో నారా లోకేశ్‌లు సత్యమేవ జయతే పేరుతో దీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. తాజాగా టీడీపీ మరో నిరసనకు పిలుపు నిచ్చింది. ఈనెల 7 అనగా శనివారం కాంతితో క్రాంతి కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి 7 గంటల నుంచి 7.05 గంటల వరకు ఇళ్లల్లో లైట్లు ఆఫ్ చేసి చంద్రబాబు నాయుడుకు మద్దతు తెలిపాలని టీడీపీ ప్రకటించింది.

## పవన్ కల్యాణ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన అంబటి రాంబాబు



ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ బలహీనపడిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతుంటే, మరోవైపు చంద్రబాబు అరెస్ట్ తర్వాత తమకు సింపతీ పెరిగిందని ప్రధాన ప్రతిపక్షం చెబుతోందని, ఇందులో ఏది నిజమని మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ పల్లకీ మోయడానికి పవన్ కల్యాణ్ సిద్ధమయ్యాడని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఎంతమంది కట్టకట్టుకొని వచ్చినా జగన్‌కు, వైసీపీకి ఏమీ కాదన్నారు. ప్రజల ఆశీర్వాదంతో తాము మళ్లీ గెలిచితీరుతామన్నారు.

తప్పు చేసి జైలుకెళ్లిన ముఖ్యమంత్రులు ఎవరూ రాజకీయంగా బతికిబట్టకట్టలేదన్నారు. అలా జైలుకు వెళ్లిన మాజీ సీఎంల విషయానికి వస్తే జయలలిత పరిస్థితిని చూశామన్నారు. టీడీపీ మునిగిపోయే నావ అని, మళ్లీ ఎవరు లేపినా లేచే పరిస్థితి లేదన్నారు. అలాంటి టీడీపీకి, చంద్రబాబుకు జనసేన అధినేత మద్దతిస్తున్నారని విమర్శించారు

## ఇండియా కూటమి లోకి టిడిపి జనసేన..?

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 06: ఇండియా కూటమిలోకి మరో రెండు పార్టీలు చేరనున్నాయా? అంటే అవుననే సూచనలు కనిపిస్తున్నాయి. చంద్రబాబు అరెస్ట్ తో టిడిపి, బిజెపికి గుడ్ బై చెప్పడం ద్వారా జనసేన ఇండియా కుటుంబంలోకి చేరుతాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. బిజెపికి వ్యతిరేకంగా.. ప్రాంతీయ పార్టీలతో ఇండియా కూటమి బలంగా కనిపిస్తోంది. అయితే దేశవ్యాప్తంగా ఎన్డీఏ కూటమిని నడిపిస్తున్న బిజెపి బలంగా ఉంది. ఇండియా కూటమిలో అతిపెద్ద పార్టీగా ఉన్న కాంగ్రెస్ బలహీనంగా ఉంది. కానీ ఎన్డీఏ కూటమిలో ఉన్న ప్రాంతీయ పార్టీల కంటే.. ఇండియా కూటమిలో ఉన్న ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. తాజాగా టిడిపి, జనసేన చేరితే ఇండియా కూటమి బలం పెరిగే అవకాశాలు ఉన్నాయి.

మిగతాది 2లో...

## టీడీపీ నేత నారా లోకేశ్‌కు థ్యాంక్స్ చెప్పిన మంత్రి రోజా!

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు అన్యాయాన్ని చెబుతామని అంటున్నారని, ఇందుకు ఆయనకు థ్యాంక్స్ అని వైసీపీ నేత, మంత్రి రోజా అన్నారు. శుక్రవారం రాజమండ్రి జైల్లో చంద్రబాబుతో ములాఖత్ అనంతరం నారా లోకేశ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబుకు చేసిన అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామనే ఉద్దేశ్యంతో మాట్లాడబోయి, చంద్రబాబు చేసిన అన్యాయాన్ని అంటూ పొరపాటున మాట్లాడారు. ఈ వీడియో క్లిప్పింగ్‌ను రోజా ట్వీట్ చేస్తూ, లోకేశ్‌కు థ్యాంక్స్ చెప్పారు.‘చంద్రబాబు నాయుడు చేసిన అన్యాయానికి ఈరోజు అరెస్టు అయ్యారు, చంద్రబాబు ఏ విధంగా ఈ రాష్ట్ర ప్రజల డబ్బులను దోచుకున్నారో ఆయన చేసిన అన్యాయాన్ని గడపగడపకి వైసీపీ వెళ్ళి తెలియజేస్తుంటే, మేము కూడా గడపగడపకు వెళ్లి ప్రతిమనిషికి కూడా చంద్రబాబు నాయుడు చేసిన అన్యాయాన్ని చెబుతామని చెప్పినందుకు థాంక్యూ.. లోకేశ్. ఇప్పటికైనా మీ తండ్రి చేసిన తప్పుల్ని, ఈ రాష్ట్రానికి చేసిన అన్యాయాన్ని ప్రజలకు చెప్పడమే కాదు ప్రజల్ని క్షమించమని అడిగితే ఇంకా బాగుంటుంది..!!’ అంటూ ట్వీట్ చేశారు.



## వైసిపి అష్టదిగ్బంధనం నుండి టిడిపి విడిపించుకుంటుందా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 06:

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో రాజకీయ పరిణామాలు అందర్నీ ఆలోచనలో పడివేస్తున్నాయి. ఇవన్నీ కూడా వైసిపి మళ్లీ అధికారంలోకి రావడానికి జగన్ అమలు చేస్తున్న వ్యూహాలే అని అర్థమవుతుంది. ఇన్ని సంవత్సరాలలో ఎప్పుడు ఏ రాజకీయ నాయకుడు ఉపయోగించని వ్యూహాలను జగన్ అనుసరిస్తున్నారని, రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రెండేళ్ల క్రితం ఎఫ్ఐఆర్ అయిన కేసులో, ఎన్నికలకు ఆరు నెలల ముందు ప్రతిపక్ష నాయకుడిని అరెస్ట్ చేయించడం అంటే అది సాహసేవపేతమైన నిర్ణయం అని రాజకీయ వర్గాలు అంటున్నారు.టిడిపి అధినాయకుడిని అరెస్టు చేస్తే సానుభూతితో టీడీపీకి ఓట్లు పడతాయని సామాన్యులకు సైతం అర్థమవుతుంది. కానీ జగన్ వ్యూహం ఏంటనేది అందరినీ ఆలోచనలో పడ వేస్తోంది. పార్టీ అధినేత జైలులో ఉంటే అధినేత జైలులో ఉన్న ఒక్కొక్క రోజుకు బయట ఉన్న కార్యకర్తలలో ధైర్యం సన్నగిల్లుతుంది, బయటకు కనిపించని భయం పెరుగుతోంది. అలా కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీసి ఎన్నికల ప్రణాళికను ఆపగలిగారని రాజకీయ వర్గాలు అంటున్నాయి. అంతేకాకుండా గత ఎన్నికలలో కూడా టిడిపికి రావలసిన డబ్బును అందకుండా చేసి ఎన్నికలలో టిడిపి ఓటమికి వైసీపీ కారణమయ్యారని ఆరోపణలు కూడా వినిపించాయి. ఇప్పుడు కూడా అదే వ్యూహాన్ని అనుసరించి టిడిపిని అష్టదిగ్బంధనంలో ఉంచి విజయాన్ని సాధించాలని వైసీపీ ఆలోచిస్తోంది.టిడిపికి ఎన్నికల్లో ప్రచారానికి గాని, అభ్యర్థులు ఖర్చు పెట్టడానికి గాని కావలసిన ఆర్థిక మూలాలను దెబ్బ కొట్టాలని జగన్ ఆలోచిస్తున్నారని అంచనా. టిడిపి బ్యాంక్ అకౌంట్ లపై సిబిఐ నిఘా ఉంది. టిడిపికి డబ్బును సమకూర్చే నారాయణ లాంటి ఒక పదిమంది పెద్ద నాయకుల బ్యాంక్ అకౌంట్లో పైన కూడా సిబిఐ నిఘా ఉంది. గతంలో ఎన్ఆర్ఐలు కూడా ఫండ్ ఇచ్చేవారు కానీ, ఇప్పుడు ఎన్నారై ఖాతాలపై కూడా సిబిఐ నిఘా నేత్రాన్ని ఉంచారని తెలుస్తోంది. జగన్ కు బిజెపితో ఉన్న సాన్నిహిత్యం వల్ల రాష్ట్రంలోని పరిస్థితులన్నింటినీ జగన్ తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.



# వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును జైల్లో పెట్టారు.- నారా లోకేష్

"2014, 2016, 2018లో పార్టీ సభ్యత్వాలు చేశాం, 2022లో కూడా సభ్యత్వాలు చేశాం. దీనికి రుసుముగా రూ.100లు చొప్పున తీసుకున్నాం. 1300 బ్రాంచిల్లో మా కార్యకర్తలు రుసుమును జమ చేశారు. ఆ డబ్బులు టీడీపీ మెయిన్ అకౌంట్ కు వచ్చాయి. టీడీపీ కార్యకర్తలకు ఇచ్చిన హామీ మేరకు ప్రమాదంలో చనిపోయిన వారికి బీమా కూడా చెల్లించాం. దేశంలో మరెక్కడా లేనివిధంగా రూ.110 కోట్లు ప్రమాదా బీమా సొమ్మును టీడీపీ కార్యకర్తలకు అందించాం. అద్భుతమైన ప్రమాద బీమాను మేము ఏర్పాటు చేశాం. చంద్రబాబు అరెస్టు తర్వాత నాపైనా అనేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు అంశంలో 41ఏ నోటీసు ఇస్తామన్నారు. ఫైబర్ గ్రిడ్ లో నా పాత్ర లేదు..ఆధారాలుంటే 41ఏ నోటీసు ఇస్తామని కోర్టుకు చెప్పారు. ప్రజల ఆశీస్సులతో 1982 నుండి పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా టీడీపీ రాష్ట్రప్రజానీకానికి సేవ చేస్తోంది. కర్నూలు జిల్లాలో వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వం కన్నా చంద్రబాబు ముందు స్పందించారు. కోవిడ్ సమయంలో ప్రజలకు మాస్కులు, మందులు అందించాం. ఉత్తరాఖండ్ వరదల్లో తెలుగువాళ్లు చిక్కుక్కుంటే ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి ఇంటి దగ్గరవరకు సురక్షితంగా వదిలిపెట్టాం. అది ప్రజల పట్ల మా పార్టీకి ఉన్న చిత్తశుద్ధి. 28 రోజులు వ్యవస్థలను మేనేజ్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ లో పెట్టినా ప్రజల కోసం పోరాడాలని చంద్రబాబు మాతో చెప్పారు . నేనుగానీ, మా కుటుంబ సభ్యులు ఏనాడూ తప్పు చేయలేదు. నేను తప్పు చేస్తే జైలుకు పంపే మొదటి వ్యక్తి చంద్రబాబు. న్యాయ పోరాటం చేస్తున్నాం.. సుప్రీంకోర్టులో క్వాష్ తోపాటు, ఏసిబికోర్టులో బెయిల్ పై తీర్పు సోమవారానికి వేశారు. చంద్రబాబునాయుడుపై మోపిన తప్పుడు కేసులపై శాంతియుతంగా ఆందోళనలు కొనసాగిస్తాం" అని లోకేశ్ చెప్పారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా సాయంత్రం 7గంటలకు ప్రతిఒక్కరూ లైట్లు ఆపి కొవ్వొత్తులు, కాగడాలు లేదా సెల్ ఫోన్ టార్చ్ లైట్ వేసి సంఘీభావం తెలుపుతామన్నారు లోకేశ్. టీడీపీ ఏ పిలుపిచ్చినా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని అన్నారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత రాష్ట్రపతి నుండి ఇతర పార్టీల వారిని కలిశామని%ాా%. వారంతా చంద్రబాబు తప్పు చేయరనే చెప్పారని పేర్కొన్నారు. టీడీపీ అకౌంట్లు సీఐడీ అడిగితే మెయిల్ ద్వారా అందించామని వెల్లడించారు. మాకు వచ్చిన ప్రతి రూపాయిని ప్రతి మహానాడులో కార్యకర్తల ముందు వివరాలు పెడుతున్నామని%ాా%. ఎన్నికల కమిషన్, ఐటీకి కూడా పంపించామని లోకేశ్ చెప్పుకొచ్చారు. టీడీపీ అధికారంలో ఉన్నా వైసీపీకి ఎక్కువ ఎలక్ట్రోరల్ బాండ్లు వచ్చాయని%ాా% వంద కోట్ల దాకా వైసీపీకి వచ్చాయన్నారు. వైసీపీకి వంద కోట్లు ఎవరిచ్చారో ఏసీబీ బయటపెట్టగలదా? అని ప్రశ్నించారు.

"టీడీపీ - జనసేన జాయింట్ యాక్షన్ కమిటీని త్వరలో ప్రకటిస్తాం. ఆ కమిటీ నిర్ణయించిన కార్యక్రమాలను అమలుచేస్తాం. టీడీపీ-జనసేన పొత్తుపై వైసీపీ ఎందుకు కంగారు పడుతోంది. టీడీపీ-జనసేన కలిసే ఎన్నికలకు వెళ్తాయి..మమ్మల్ని చూస్తే వైసీపీకి ఎందుకు భయపడుతోంది? ఎక్కడ నుంచి పోటీచేయాలన్నది మేం నిర్ణయించుకుంటాం. చంద్రబాబు ఎప్పుడూ ఆయన ఆరోగ్యం కాపాడుకుంటారు..కానీ ఇప్పుడు ఫిజికల్ సేఫ్టీపైన ఆందోళన ఉంది. రాజమహేంద్రవరం జైలులో చంద్రబాబుపై దాడి చేస్తామని ఎస్పీకి లేఖ కూడా వచ్చింది. చంద్రబాబుకు జైల్లో సరైన భద్రతలేదు. జైల్లో నక్సల్స్, గంజాయి బ్యాచ్ జైల్లో ఉంది. చంద్రబాబు జైల్లోకి వెళ్లే వీడియోలు ఎందుకు బయటకు వచ్చాయి..దానిపై ప్రభుత్వం స్పందించలేదు. వైసీపీ అనుకూల మీడియా కూడా ఆ వీడియోలను ప్రసారం చేశారు. దీనిపై మేము కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేస్తాం. బయటకు వచ్చిన యువగళం వాలంటీర్లలో కొందరిని మళ్లీ జైల్లో పెట్టారు. మేం అధికారంలోకి వచ్చాక చట్టాన్ని ఉల్లంఘించిన పోలీసు అధికారులపైనా జ్యుడిషియల్ విచారణ వేసి చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పోలీసులు అమలు చేయాలి. యువగళాన్ని ఎప్పుడు ప్రారంభించాలనే విషయమై పార్టీ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం" అని లోకేశ్ అన్నారు.

చంద్రబాబు అరెస్టు అంశంలో కేంద్ర హస్తం ఉందనడానికి ఆధారాలు లేవన్నారు లోకేశ్. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయనని స్పష్టం చేశారు.

# ఇండియా కూటమి లోకి టిడిపి జనసేన..?


ఎన్డీఏ నుంచి బయటకు వచ్చినట్లు పవన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అటు తెలుగుదేశం పార్టీ ఎన్డీఏకు దగ్గర కావాలనుకున్నా బిజెపి ఆసక్తి చూపలేదు. ఇప్పుడు తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ సైతం ఎన్డీఏలో చేరేందుకు మొగ్గు చూపడం లేదు. అటు చంద్రబాబును ఇండియా కూటమిలోకి తీసుకెళ్లాలని వామపక్షాలు భావిస్తున్నాయి. సిపిఐ నేత నారాయణ నేరుగా చంద్రబాబు కి ఈ విషయం చెప్పుకొచ్చారు. అయితే గత ఎన్నికల్లో జరిగిన పరిణామాల క్రమంలో చంద్రబాబు వెనక్కి తగ్గారు. ఇప్పుడు పవన్ టిడిపి తో పొత్తు ప్రకటన, అటు ఎన్డీఏ కి గుడ్ బై చెప్పడం వంటి కారణాలతో నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి ఎదురయ్యింది.

ఏపీలో బిజెపి కంటే వామపక్షాలే శ్రేయస్కరమని సర్వేలు తేల్చి చెబుతున్నాయి. తాజాగా వెల్లడైన ఒక సర్వేలో టిడిపి, జనసేన కూటమితో వామపక్షాలు కలిస్తే అద్భుత విజయం దక్కుతుందని తేలింది. అదే బిజెపితో అయితే వైసీపీకి అనుకూల ఫలితం వచ్చే అవకాశం ఉందని ఈ సర్వే తేల్చింది. దీంతో టిడిపి, జనసేన పునరాలోచనలో పడ్డాయి. వామపక్షాల వైపే మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే వామపక్షాలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్న ఇండియా కూటమి వైపు టిడిపి, జనసేన వెళ్లాల్సి ఉంటుంది.

గత ఎన్నికల్లో జనసేన వామపక్షాలతో కలిసి పని చేసింది. పవన్ భావజాలానికి, వామపక్ష భావజాలానికి దగ్గర సంబంధాలు ఉన్నాయి. అటు తెలుగుదేశం పార్టీ సైతం పలు సందర్భాల్లో వామపక్షాలతో కలిసి పని చేసింది. మంచి విజయాలను దక్కించుకుంది. అందుకే మూడు పార్టీల కలయిక చాలా సులువు అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికైతే చాలా సంవత్సరాల తర్వాత వామపక్షాలు ప్రధాన రాజకీయ పక్షాల స్నేహాన్ని అందుకోనున్నాయి. ఆ రెండు పార్టీలను జాతీయస్థాయిలో ఇండియా కూటమి వైపు తీసుకెళ్ళనున్నాయి.

## బొగ్గులైన్ వాసులకుకేటాయించిన స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.


ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 06:
నంద్యాల పట్టణంలోని కుందూ బ్రిడ్జి సమీపంలో బొగ్గులైన్ ప్రాంత వాసులకు కేటాయించిన స్థలాల శుక్రవారం శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి పరిశీలించారు. స్థలాలలో నివాసయోగ్యంగా ఉండే విధంగా అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పేదలకు మంచి చేసే ప్రభుత్వం తమదని, రాజకీయాలకు, అతితంగా  పేదలకు మంచి చేసే ప్రభుత్వం తమదని రాజకీయాలకు వర్గాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు.





## గోపవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 06:
మహానంది మండలం  గోపవరం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శనివారం ఉదయం 9.30గంటలకు  జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శివ నాగజ్యోతి శుక్రవారం తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ  జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహించి, మందులను ఉచితంగా అందజేస్తారని,గ్రామంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చెల్లా వెంకటేష్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 06:
వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా చల్లా వెంకటేష్ ను నియమిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల లక్ష్మీకాంతయ్య తెలిపారు. నంద్యాలలో జరిగిన వడ్డెర సంఘం సమావేశంలో చెల్లా వెంకటేష్ను వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ, నియామక పత్రాన్ని చెల్లా వెంకటేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బత్తుల లక్ష్మీకాంతయ్య మాట్లాడుతూ నంద్యాల జిల్లా వడ్డెర సంఘానికి చల్లా వెంకటేష్ అనేక సేవలందించారన్నారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని అనేక సంవత్సరాలుగా పోరాటం సాగిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ మాట్లాడుతూ వడ్డెర సంఘం అభివృద్ధికి సర్వశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దిలేటి రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య, మంజుల సుంకన్న, సంపంగి శివ భాస్కర్, అడ్వకేట్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధిత వ్యక్తికి ఆర్థిక సహాయం.

-4వేల నగదు ,100 కేజీల బియ్యం అందజేత.

-దాతలు సహకారం అందించండి.



ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 06:
క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి వైసిపి నాయకులు గజ్జ పెద్దపక్కీరయ్య ఆర్థికసాయం శుక్రవారం అందజేశారు.మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన తుడిమెళ్ళ పెద్ద హసన్ కుమారుడు మహబూబ్ బాషా  గత రెండు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు సంతానం.కాగా వీరి కుటుంబానికి  గాజులపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గజ్జ పెద్దపకీరయ్య  పరామర్శించి, తన వంతు సహాయంగా నాలుగు వేల రూపాయలు నగదు మరియు 100 కేజీల బియ్యాన్ని అందించటంతో పాటు, తమకు ఎప్పుడు ఎటువంటి సహాయం కావాలన్నా తను ముందు ఉంటానని భరోసా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తుడిమెళ్ళ మహబూబ్ బాషా నిరుపేద కుటుంబం అని, ఇటువంటి వారికి దాతల సహకారం ఎంతో అవసరమని, దాతలు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కరీం భాషా, మదర్సా, బడే భాష, రోసన్న, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యం పట్ల  జగనన్న ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. -ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ అక్టోబర్ 06:
రాష్ట్రంలో పేదల పట్ల వైఎస్ఆర్సిపి ప్రభుత్వం సీఎం జగనన్న చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నడానికి నేడు రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమే నిదర్శనం అని ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల మండలం అయ్య లూరు గ్రామంలోని రెండవ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదల ప్రాణాల కన్నా, ఆరోగ్యం కన్నా ఏది ముఖ్యం కాదని నమ్మిన మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ  ఇంటి వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి జగనన్న ఆ రోగ్య సురక్ష ప్రత్యేక క్యాంపుల ద్వారా వైద్య సేవలను అందిస్తూ అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులో ఈసీజీ, యూరిన్, హిమోగ్లోబిన్, షుగర్ తదితర వైద్య పరీక్షలను నిర్వహించి, దాదాపుగా 110 రకాల మందులను అవసరమైన వారికి అందజేయడం జరుగుతుందన్నారు. కంటి పరీక్షలు చేసి వారికి అద్దాలు అందిస్తున్నామన్నారు. అలాగే వినికిడి లోపం చిన్నారులకు ఖరీదైన కాంక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్ లను చేయించేందుకు అవసరమైన 12 లక్షల రూపాయలను ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. అయ్య లూరు గ్రామంలో చిన్నారికి ఇటీవలే కాంక్లియర్ ఇంప్లాంట్ చికిత్స నిర్వహించడం జరిగిందని, చక్కగా చిన్నారికి వినపడుతుంది తెలిపారు. అలాగే గ్రామంలో టిడిపి పార్టీకి చెందిన వారి కుమార్తె సుప్రజకు 6 లక్షల రూపాయలతో పార్టీలకు అతీతంగా కేవలం పేదవారికి వైద్య సేవలను అందించాలని సదుద్దేశంతో కాంక్లియార్ ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామంలోని టిడిపి వార్డు మెంబర్ అయిన నాగేశ్వరరావు అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడేందుకు పార్టీలను చూడకుండా ఎల్ఓసి ద్వారా 8 లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో కూడిన ఆపరేషన్ ను నిమ్స్ హాస్పిటల్లో చేయించడం జరిగిందని చెప్పారు. ఆపరేషన్ విజయవంతమై ఆయన ఆరోగ్యంగా ఉన్నారన్నారు. తమ నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల పట్ల మనసుతో పరిపాలించాలని రాజకీయాలను, కుల, మతాలను పక్కన పెట్టాలని తెలియజేశారన్నారు. అటువంటి మనసున్న మంచి నాయకుడి నాయకత్వంలో తాము పేదలకు సేవ చేసే అవకాశం కలగడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలను వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. జగన్ అన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రవికుమార్ రెడ్డి, అబ్దుల్ రషీద్, శంకర్ రెడ్డి, ఎల్లయ్య ,ఎల్ల సుబ్బయ్య ,వైస్ ఎంపీపీ పుష్పలత ,వై స్ సర్పంచ్ శివ లలిత, గ్రామ వైసిపి నాయకులు వైద్యులు పాల్గొన్నారు



# జగనన్న సురక్షకు ...

# అధికారులు ఫుల్... రోగులు నీల్.

-జనం లేని.... జగనన్న ఆరోగ్య సురక్ష. - ప్రజల్లో అవగాహన లేక విలవిల పోతున్న వైద్య శిబిరం.

-ప్రజలకు ఉచిత వైద్య పరీక్షల సమాచారం తెలియపరచడంలో అధికారులు విఫలం.!

ఆంధ్ర ప్రగతి నంద్యాలరూరల్ అక్టోబర్ 06:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నంద్యాల జిల్లా నంద్యాల మండలం గురువారం పెద్దకొట్టల గ్రామంలో జనం లేకపోవడం వల్ల గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం వెల వెల పోయింది.
ముఖ్యంగా రాష్ట్ర, జిల్లా, గ్రామీణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వేలాది రూపాయలు ఖర్చు చేస్తుంది. దీంతో నంద్యాల మండలంలోనీ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం క్రింద ఒక్కొక్క గ్రామానికి 20వేల రూపాయలు కేటాయించడం జరిగినట్లు తెలుస్తుంది. ప్రభుత్వం తలపెట్టిన సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు ఎంతో ఆశాజనకంగా ఉంటుందని ప్రభుత్వం భావించింది. కానీ నంద్యాల మండలంలోని పెద్ద కొట్టాల గ్రామంలో నిర్వహించిన సురక్ష కార్యక్రమం జనం లేక అలాగే గ్రామస్తులకు సరైన సమాచారం లేకపోవడంతో గ్రామంలో గర్భిణీ స్త్రీలు, వృద్ధులు చిన్నపిల్లలు అధికారులపై అహసహనం వ్యక్తం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పై విషయంపై ఎంపీడీవో సుగుణ శ్రీ, ఈవో ఆర్ డి మహీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భార్గవిలను మీడియా ప్రశ్నించగా గ్రామంలోని అందరూ వ్యవసాయ పనులకు వెళ్లారని కాగా సరైన సమయానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుంటారని సున్నితంగా సమాధానం ఇచ్చారు. అయితే గ్రామంలోని రోగులను,గ్రామస్తులను గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరంపై
ప్రజలను అడుగగా వారు ఇక్కడ జరుగుతున్న వైద్య శిబిరంపై తమకు తెలియదని, దీంతో గ్రామంలో ఉన్న కూలి పనులకు వెళ్లామని వారు మీడియాకు వివరించారు. అధికారులు మండలంలోని గ్రామాలకు సరైన సమాచారం తెలియజేయడంలో అధికారులు విఫలమయ్యారని
ప్రజలందరూ చర్చించుకోవడం విశేషం.... ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యం కోసం తలపెట్టిన ఈ కార్యక్రమానికి గ్రామాల్లో నిర్వహిస్తున్న సురక్ష శిబిరాలకు అధికారులు అందరూ ఫుల్లుగా హాజరవుతున్నారు.కాగా సరైన సమాచారం లేకపోవడంతో రోగులు మంచాలకి పరిమితమై శిబిరాలు విలవెలబోతున్నాయి



## ప్రజా ఫిర్యాదులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించండి.



-మండల స్థాయి స్పందనకు 63 దరఖాస్తులు.

-జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.

-స్పందన కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బ్రిజేంద్రనాథ్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి ఉయ్యాలవాడ, అక్టోబర్ 06:
మండల స్థాయి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రజా ఫిర్యాదులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉయ్యాలవాడ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయ ఆవరణలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య ఇతర జిల్లా అధికారులు ప్రజల నుండి వినతులను స్వీకరించారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల బ్రిజేంద్రనాథ్ రెడ్డి, జలవనరుల శాఖ ఛైర్పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చి మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఈ మేరకు స్వీకరించిన విజ్ఞప్తులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది కోఆర్డినేషన్ చేసుకుని బియాండ్ ఎస్ఎల్ఎ లోగా సమస్యలను పరిష్కరించాలన్నారు. మండల స్థాయి స్పందనకు 63 దరఖాస్తులు వచ్చాయని వీటన్నింటినీ క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా అనేక ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకొని మరీ పరిష్కరిస్తున్నారన్నారు. సమస్యలు ఉన్న ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.
మండల స్థాయి స్పందనలో కొన్ని వినతులు
1) ఉయ్యాలవాడ మండలం బోడెమ్మనూరు గ్రామ వాస్తవ్యుడు ఇమాం హుస్సేన్ సర్వే నంబర్ 920-2 లో 2.03 సెంట్లలో నాకు చెందాల్సిన 0.38 సెంట్ల కు గాను 0.28 సెంట్లు మాత్రమే ఆన్లైన్ లో చూపిస్తుందని.... మిగతా 0.10 సెంట్ల భూమిని ఆన్లైన్ లో చేర్చి తన సమస్యను తీర్చాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
2) ఉయ్యాలవాడ మండలం హరివరం గ్రామానికి చెందిన పుల్లయ్య తన భార్య పార్వతమ్మకు కాళ్ళు, చేతులు పనిచేయనందున మంచానికి మరియు వీల్ చైర్ కి పరిమితమైందని... వైఎస్ఆర్ పెన్షన్ కానుక నిమిత్తం మెడికల్ సర్టిఫికేట్ ను ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.
3) ఉయ్యాలవాడ మండలం తుడుములదిన్నె రజకులు గ్రామంలో బట్టలు ఉతకడానికి ప్రభుత్వం దోబి ఘాట్ మరియు బట్టలు అరేసుకోవటం కోసం ఖాళీ స్థలం కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

## ఎస్,సి ఎస్టీ అట్రాసిటీ కేసులను వేగంగా పరిష్కరించండి.

-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 06:
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించిన కేసులను ఆలశ్యం చేయకుండా వేగంగా పరిష్కరించేందుకు పోలీసు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్ట పటిష్ట అమలుపై జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ జి.వెంకట రాముడు, డిఆర్ఓ పుల్లయ్య, సాంఘిక సంక్షేమ శాఖ డిడి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిటికెల సలోమి, జీవన్ రాజు, రమేష్, , దిలీప్ రాజు, అశోక్ నాయక్, మమత, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఎస్,సి ఎస్టీల అట్రాసిటీ కేసులు జాప్యం లేకుండా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు రెవెన్యూ, పోలీసు అధికారులు సమిష్టిగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గత 3 నెలల్లో ఎస్,సి ఎస్టీలకు సంబంధించి నమోదైన 32 కేసులు దీర్ఘకాలం పెండింగ్లో ఉండకుండా వేగవంత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ఏడాది జులై నాటి నుండి సెప్టెంబర్ వరకు నమోదైన 21 కేసులకు సంబంధించిన 33 మంది బాధితులకు 24 లక్షల 6 వేల రూపాయలు పరిహారం చెల్లించామన్నారు. ఛార్జ్ షీట్ అయిన వాటికి సంబంధించి 30 లక్షల 50 వేల రూపాయలు చెల్లించామన్నారు. ఛార్జ్ షీట్ అయ్యేంతవరకు పరిహారం పెండింగ్ పెట్టకుండా ఏ స్థాయిలో క్లియర్ అయితే ఆ స్థాయిలో పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ పుల్లయ్యను కలెక్టర్ ఆదేశించారు.
ప్రతినెల 30వ తేదీ పౌర హక్కుల దినోత్సవం అన్ని మండలాల్లో నిర్వహించేందుకు తాసిల్దార్లు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి డిఆర్ఓను ఆదేశించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ మాట్లాడుతూ జూపాడుబంగ్లా, పగిడ్యాల మండలాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలకు భూములు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆర్టీఓను సూచించారు.
ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి ఆళ్లగడ్డలో ఉన్న 4 కేసులు, ఆత్మకూరులో 9, డోన్ లో 10, నంద్యాలలో 6, ఎస్సీ, ఎస్టీ సెల్ కు సంబంధించిన



3 కేసుల వివరాలు అడిగి తెలుసుకొని పెండింగ్లో ఉన్న కేసులపై త్వరితగతిన స్పందించి క్లియర్ చేయాలని ఏఎస్పీ వెంకటరాముడు వివరించారు.
జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జీవన్ రాజు, రమేష్, చిటికల సలోమి, దిలీప్ రాజు, అశోక్ నాయక్, మమత, శ్రీనివాసులు సూచించిన అంశాలన్నిటిపై నివేదికలు తెప్పించుకొని సత్వరమే పరిష్కరించి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ అధికారిక సభ్యులు, నంద్యాల, డోన్, ఆత్మకూరు డివిజన్ల డిఎస్పీలు, ఆర్డీఓలు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## సంజీవనగర్ నుండి శ్రీనివాసనగర్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంబించిన ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ అక్టోబర్ 06:
నంద్యాల పట్టణం ఆధునీకరణలో భాగంగా సంజీవనగర్ నుండి శ్రీనివాసనగర్ వరకు 40లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను శుక్రవారం నంద్యాల శాసనసభ్యులు శిల్పారవిరెడ్డి ప్రారంభించారు. రానున్న రోజుల్లో నంద్యాల పట్టణాన్ని మరింత అభిపథంలో తీసుకెళ్లడానికి కృషిచేస్తామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాగా మారిన తర్వాత పట్టణం అభివృద్ధి మరింత వేగవంతంగా చేపడుతున్నామన్నారు. పట్టణ ఆధునీకరణలో భాగంగా 40లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభించడం జరిగిందన్నారు. పట్టణంలో మీడియన్ ల్యాండ్ స్కేపింగ్ చేపడుతున్నామని తెలిపారు. గతంలో శ్రీనివాస సెంటర్ నుండి గాంధీ చౌక్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేశామని, టెస్టింగ్ చేపట్టి త్వరలో పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళ రెడ్డి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, నంద్యాల రెండవ క్లస్టర్ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు పున్నాశేషయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఓకే కుటుంబంలో నలుగురికి పోలీస్ ఉద్యోగాలు

(సిర్గాపిర్
వలస కూలి చెరుకు సీజన్ వచ్చిందంటే వలస వెళ్లే కుటుంబం అది. ఈ కుటుంబంలో నలుగురికి పోలీసు ఉద్యోగాలు రావడంతో ఆ కుటుంబంలో ఆనందం అవధులు దాటింది. ఆ తాండాలో కూడా సంతోషకర వాతావరణం ఏర్పడింది.
సంగారెడ్డి జిల్లా లో నూతనంగా ఏర్పడిన సిర్గాపూర్ మండల పరిధిలోని జముల తాండ, ఓ మూలన విసిరేసినట్టు ఉండే తాండ. మొన్నటి వరకు ఆ తాండాకు రోడ్డు లేని పరిస్థితి. రెండు నెలల క్రితమే ఆ తాండకు రోడ్డు వేశారు. తల్లిదండ్రులు వలస కూలీలు చెరుకు సీజన్ వచ్చిందంటే నిజామాబాద్, మెట్టుపల్లి, జహిరాబాద్ లాంటి కర్మగారాలకు ఎడ్ల బండితో వెళ్లి చెరుకు నరికి కుటుంబాన్ని పోషించే వారు. భూమి ఉన్న అన్ని రాళ్లు రప్పలే ఉండడంతో ఎలాంటి పంట పండదు. దీంతో రెక్కల కష్టం మీదే ఆధారపడి పిల్లలను ఉన్నత చదువులు చదివించాడు. తండ్రి నెహ్రూ నాయక్, తల్లి మరోనీ బాయ్, వీరికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె పెద్ద కుమారుడు రమేష్, కూతురు రోజా, చిన్న కుమారుడు సంతోష్, పెద్ద కుమారుని పెళ్లి కాగా అతని భార్య రేణుక సైతం పోలీస్ జాబుకు ఎన్నికయ్యారు. దీంతో ఆ



కుటుంబంలో ఆనందం వెల్లి విరిసింది.

# వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రైతు పక్షపాతి

## . ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 06:
వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతన్నల పక్షపాతి అని మరోసారి నిరూపించిందని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధ్వర్యంలో రబీ సీజన్లో రైతన్నలకు 40శాతం సబ్సిడీ పై శనగ విత్తనాలు శుక్రవారము ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పంపిణీ చేశారు.


ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ... రైతుల పక్షాన నిలిచి రైతన్నలకు మంచి చేసే ప్రభుత్వం వైఎస్సార్సీపీ ప్రభుత్వం అన్నారు. రబీ సీజన్లో పంటల సాగు చేసేందుకు 40శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు అందిస్తున్నామన్నారు. గత ఏడాది 25శాతం సబ్సిడీ నుండి ఈ ఏడాది 15శాతం సబ్సిడీ పెంచుతో నేడు 40శాతం అందిస్తున్నామన్నారు. అలాగే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి రైతులకు భరోసా కల్పిస్తూ అనేక రకాల పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. తాము అమలు చేస్తున్న పతకాలు టీడీపీ వారు పథకాలు కాపీ కొట్టారని చెప్పారు. అలాగే ఏపీలో అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి నిర్ణయం తీసుకోవడం సంతోషముగా వుందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాయన్నారు. మిర్చీ రైతులకు భరోసా కల్పిస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి మిర్చీ యార్డును నంద్యాలలో ఏర్పాటు చేశారని, నేడు విజయవంతంగా ముందుకు పోతుందని రైతులకు మంచి జరుగుతుందని తెలిపారు. మిర్చీ రైతులు గుంటూరుకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. రైతుల కోసం మరో ముందడుగు వేస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి మిల్లెట్స్ సెకండరీ యూనిట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. నంద్యాల మండలం రాయ మాల్పురంలో మిల్లెట్స్ సెకండరీ ప్లాంట్ ఏర్పాటుకు తాజాగా భూమి పూజ చేశామని తెలిపారు. ప్రజలు చిరు దాన్యాల ఉత్పత్తులను ఆహారంగా తీసుకుంటే లభించే ఉపయోగాలు తెలుసుకోవాలని కోరారు. హార్టికల్చర్ రైతన్నలకు వ్యవసాయ ఉత్పత్తులను నిలువ చేసుకునేందుకు తొమ్మిది గోడౌన్లను నిర్మించేందుకు పనులను చేపట్టామని, వాటిని త్వరలో పూర్తి చేసి రైతన్నలకు అంకితం చేస్తామన్నారు. రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రైతులకు మరింత మేలు చేసే కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పోలూరు మహేశ్వర్ రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైసిపి గ్రామ సర్పంచులు, వైసిపి నాయకులు ,వ్యవసాయ శాఖ అధికారులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భూమా ఆధ్వర్యంలో 24వ రోజుకుచేరుకున్న దీక్షలు.

## -ధీక్షలో పాల్గొన్న యాదవ సంఘం నాయకులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 06:
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 24వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 24 వ రోజు శుక్రవారం యాదవ సంఘం నాయకులు,కార్యకర్తలు,నంద్యాల మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.
ఈరోజు 24 వరోజు ధీక్షలో యాదవ సంఘం నాయకులు,కార్యకర్తలు కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు.
ఈరోజు దీక్ష కు సంగిభావం తెలిపిన మేకల గొర్రెల ఫెడరేషన్ చైర్మన్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్.
నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి అక్రమ కేసులు ఎన్ని పెట్టినా భయపడే పార్టీ టీడీపీ కాదు అన్నారు.చంద్రబాబు గారిని అరెస్టు చేసి వైసీపీ పార్టీ వారి గొయ్యి వారే తవ్వుకున్నారు అన్నారు.చంద్రబాబు అంటే అభివృద్ధికి నిదర్శనం అన్నారు.రాష్ట్రం బాగు పడాలి అంటే చంద్రబాబు రావాలి అని పిలుపునిచ్చారు.
అనంతరం దీక్షలో పాల్గొన్నవారికి నంద్యాల పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖాలీల్ అహ్మద్,కౌన్సిలర్ మహబూబ్ వలి,పెద్దకొట్టాల కొండా రెడ్డి,విశ్వేశ్వర రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.
24 వ రోజు ధీక్షలో పాల్గొన్నవారు నంద్యాల నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు విజయ గౌరి యాదవ్,24 వార్డ్ ఇంఛార్జి చలపతి,%చీ%.విజయ శేఖర్,మాజీ ఎంపీపీ క్రాంతి కుమార్,పృథ్వి రాజ్,లక్ష్మీ రెడ్డి,శేషు,నాగభూషణం,మద్దిలేటి,రామాంజనేయుల ు,కీలరి వెంకటేస్వర్లు,%దీజ% సెల్ శ్రీనివాసులు,గుర్రం లక్ష్మీ,శోభ రాణి మరియు యాదవ సంఘం నాయకులు,నంద్యాల మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# పశువుల అంగడి ప్రారంభించిన సర్పంచ్ పైడి జానకి జనార్ధన్

సదాశివనగర్
సాదాశివనగర్ మండలంలోని అడ్డూర్ ఏల్లారెడ్డి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ అయినటువంటి పైడి జానకి జనార్ధన్ గ్రామంలో పశువుల అంగడి ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైడి జానకి జనార్ధన్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయినటువంటి బోలిపల్లి మహేందర్ రెడ్డి, ఎంపిటిసి లు ఎడ్ల రేణుక నర్సింలు, సంకరి లక్ష్మీ రాజలింగం, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడ్ల నర్సింలు, పశు వైద్య సంచాలకులు డాక్టర్ జుగల్ కిషోర్, వార్డు మెంబర్ యూనోస్, గ్రామస్తులు సంకరి నారాయణ, కుమ్మరి లింగం తదితరులు పాల్గొనడం జరిగింది.

# అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్





రామారెడ్డి
తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం నుండి ముఖ్యమంత్రి అల్పాహార విందు కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ఎల్లారెడ్డి శాసనసభ నియోజకవర్గంలో ఇసన్నపల్లి గ్రామం లో గాల ప్రాథమిక పాఠశాలల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు అయినటువంటి జాజాల సురేందర్ ప్రారంభించడం జరిగింది. మరియు మన ఊరి- మనబడి లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ మండల విద్యాధికారి , మండల పంచాయతీ అధికారి డి ఈ ఏ.ఈ. సి.డి.పి.ఓ స్కూల్ ఇన్చార్జ్ స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఎంఈఓ యోసఫ్, కాంప్లెక్స్ హెచ్ఎం ఆనంద్, హెచ్ఎం బాలయ్య ,సిఆర్పి మహిముద్, ఐ.ఇ.ఆర్.పి రమేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థుల కు దుస్తులు పంపిణీ



(కంగ్టి )మండల కేంద్రమైన కంగ్టి మండల్. లో. నూతన మండల తడకల్, పరిధిలో,దామరగిద్ద పి ఎం గ్రామంలో పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముత్యాల సాయిలు గ్రామ సర్పంచ్ ఆసం లక్ష్మీ రవీందర్ ఉపసర్పంచ్ బుజ్జమ్మ సాయిలు ఏఎంసీ చైర్మన్ ఆసం పండరి ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి మరియు ఉపాధ్యాయులు నాగేందర్ నారాయణ సంధ్య తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీలకు స్పోర్ట్స్ కిట్టును అందజేసిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్

(బొల్లారం
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు స్పోర్ట్స్ కిట్టు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న యువతి యువకులు క్రీడారంగంలో మంచి నైపుణ్యం సాధించి గ్రామాలకు జిన్నారం మండలనికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకున్నారు అలాగే ఈ స్పోర్ట్స్ కిస్ తో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో యువతీ యువకులు ముందుకెళ్లి పథకాలతో ప్రశంసలతో జిన్నారం మండలని గ్రామాలను మొదటి స్థానంలో తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.. అలాగే నల్తూరు గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రాములు గ్రామపంచాయతీ కార్యదర్శులు నల్తూరు సర్పంచ్ జనార్ధన్ ఉపసర్పంచ్ రమేష్ నాయకోటి లక్ష్మణ్ పద్మారావు సురేష్ అది మల్లేష్ యనగండ్ల నరేందర్ యువకులు మహిళలు పాల్గొన్నారు.

